

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 17 | జూన్ | 2024 | పేజీలు : 6


## నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి. పాటిల్



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 16, ప్రజాజ్యోతి*

ఆదివారం జిల్లా కలెక్టర్ గా ఉదయం 10 :15 నిమిషాలకు ఐడిఓసి తన ఛాంబర్ లో తొలి సంతకం చేసి నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలను జితేష్ వి. పాటిల్ స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, అన్ని శాఖల జిల్లా అధికారులు పుష్పగుచ్చం అందించి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టర్ గా పని చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అందరినీ సమన్వయం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- పొంచి ఉన్న విషసర్పాలు -
- ముమ్మరంగా సేద్యపు పనుల్లో రైతులు..!
- వేసవిలో ఖాళీగా ఉన్న భూముల్లో పాముల ఆవాసం
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యనిపుణులు
- విషం కన్నా.. ఆందోళనతోనే ప్రాణనష్టం..!
- అన్ని పాములు ప్రమాదకరం కాదు..!


*ఇల్లందు, ప్రజాజ్యోతి*

# రైతన్న... జరభద్రం..!

2 లో



విష జంతువులు అయినా పామును చూస్తే మనిషికి ఎంత భయమో.. పాములకు అంతకన్నా రెట్టింపు భయం. మనిషిని చూస్తే ఉంటుందనేది పెద్దల మాట. పాము ఎవరిని కావాలని కాటు వేయదు. పనులపై వెళ్లే క్రమంలో భాగంగా చూసుకోక పాములను తొక్కితే అవి కాటు వేయక మానవు. అయితే భారతదేశంలో ప్రస్తుతం మనకు నిత్యం కనబడే పాముల్లో కేవలం 15 శాతం మాత్రమే విషపూరితం. మిగిలినవి అంత ప్రమాదకరం కాదు. పాము విషం కన్నా ఆందోళనతో మరింత ప్రమాదకరం అని వైద్యులు చెప్పేమాట. సేద్యపు పనులు ముమ్మరం అవుతున్న నేపథ్యంలో రైతన్నలు పాములతో జాగ్రత్తగా ఉండాలన్నదే వారి సూచన.



# ఆటోమొబైల్ షాపుల ఆగడాలు

**అధిక ధరలకు స్పేర్ పార్ట్స్ అమ్మకాలు**

**హైడ్రాలిక్ ఆయిల్ ధర వెయ్యికి పైనే**

**గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్‌కు మంగళం**

**తనిఖీలు నిర్వహించని సంబంధిత అధికారులు**

*మణుగూరు, జూన్ 16, ప్రజాజ్యోతి*

మణుగూరు సింగరేణి ఏరియా బొగ్గు పరిశ్రమలు నమ్ముకొని గతంలో ఎంతోమంది జీవనోపాధి కోసం బొగ్గు సరఫరా చేసేందుకు లారీలను కొనుగోలు చేశారు. ఈ ప్రాంతంలో ఒకప్పుడు 500 మందికి పైగా లారీ యాజమానులు ఉండేవారు ప్రస్తుతం ఆ సంఖ్య తగ్గింది. అయితే వీరు వ్యాపారాలు నిర్వహించే సమయంలో లారీలకు రిపేరు వస్తే వాటికి సంబంధించిన స్పేర్ పార్ట్స్ కొనాలంటే ఒకప్పుడు విజయవాడ, పాల్వంచ లాంటి పట్టణాలకు వెళ్లి రావాల్సి ఉండేది. ఏ చిన్న స్పేర్ పార్ట్స్ పోయిన రోజుల కొద్ది లారీలు ఆగిపోయే పరిస్థితులు ఉండేవి. అంతేగాక

2లో ▶

## మానవత్వం చాటుకున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

*బూర్గంపహాడ్ జూన్ 16 ప్రజాజ్యోతి*



విధులలో చేరిన మొదటి రోజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆపదలో ఉన్నవారికి సేవలందిస్తూ శభాష్ అనిపించుకున్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద ఆటో ద్విచక్ర వాహనం ఢీకొని ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. భద్రాచలం రామయ్య దర్శనం చేసుకొని అటువైపుగా కొత్తగూడెం వెళ్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూడడంతో వెంటనే అక్కడికి చేరుకొని హుటాహుటిన అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను సూచించారు. క్షతగాత్రులను కలెక్టర్ స్వయంగా అంబులెన్స్ లోకి ఎక్కించి పంపించడం అభినందనీయమని తొలినాడే రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆదుకుంటూ మానవత్వం చాటుకున్న కలెక్టర్ మంచి మనసును స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

## ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### ఎస్పీ రోహిత్ రాజు



*కొత్తగూడెం, జూన్ 16, ప్రజాజ్యోతి*

బక్రీద్ పండుగను జిల్లా ప్రజలంతా సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు రేపు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మసీదులు, దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బందోబస్త్ విధులకు హాజరయ్యే అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా 07 చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా నివారిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది మొత్తం బక్రీద్ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను ప్రజలు నమ్మకూడదని తెలియజేశారు. ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ – 100కు ఫోన్ చేసి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలియజేయాలని కోరారు. ఎవరైనా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టం పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రైతన్న జర భద్రం..!

ఇల్లందు, జూన్ 16,ప్రజాజ్యోతి:

వ్యవసాయ పనులు ఊపందుకుంటున్న ప్రస్తుత సమయంలో రైతులను విష సర్పాల బెడద బెంబేలెత్తిస్తోంది. వాతావరణం చల్లబడడంతో పాములు తమ ఆవాసాల నుండి బయటకు వచ్చేస్తుంటాయి. ప్రతి యేటా జూన్ నుండి సెప్టెంబర్ వరకు పాము కాట్లు అధికంగా నమోదవుతుంటాయి. రెండో పంట తర్వాత రైతులు పెద్దగా పొలాల వైపు వెళ్లరు. ఎండాకాలంలో ఖాళీగా ఉండే పంట పొలాలను విషసర్పాలు ఆవాసం చేసుకుంటాయి. రుతుపవనాల రాకతో రైతులు, రైతు కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. ఈ క్రమంలోనే అప్రమత్తంగా లేని రైతులు, కూలీలు పాముకాటుకు బలై నిండు ప్రాణాలు కోల్పోతుంటారు. రైతులు పొలాల్లోకి వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. ఇవి పాటిస్తే పాము కాటు నుండి త్వరగా కోలుకోవచ్చని చెబుతున్నారు.



**అన్ని పాములు ప్రమాదకరం కాదు**

పాముల్లో చాలా వాటికి విషం ఉండదు. 15 శాతం పాములతోనే ప్రమాదం ఉంటుంది. సాధారణంగా పాముకాట్లలో 50 శాతం విష ప్రభావం లేకుండా కేవలం గాయాలు మాత్రమే ఉంటాయి. అయితే పాము కాటు వేసిందనే భయంతో షాక్ కు గురై చాలా మంది ప్రాణాలు కోల్పోతుంటారు. ధాన్యం సంచులు, గడ్డివాములు మొదలైనవి ఉండే చోట ఎలుకలు ఎక్కువగా తిరుగుతుంటాయి. చల్లదనం ఉండే చోటుకు కప్పలు కూడా చేరుకుంటాయి. వీటిని ఆహారంగా తినేందుకు పాములు వస్తుంటాయి. ఇలాంటి స్థలాలలో తిరిగేటప్పుడు అక్కడున్న వస్తువుల కదలికలపై నిఘా ఉండాలి. కొన్ని స్థలాలలో కుప్పలుగా వేసిన కట్టెలు, పిడకల మధ్యలో విషసర్పాలు చేరుతుంటాయి. రాత్రిపూట పొలాలకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా టార్చ్ లైట్లు ఉపయోగించాలి. రాత్రిపూట బయటకు వెళితే తప్పనిసరిగా చెప్పులు ధరించాలి. గోడ పక్కన మురుగునీరు, చెత్తాచెదారం, ముళ్లపొదలు లేకుండా చూడాలి. గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వెలుతురు ఎప్పుడు ఉండేలా చూసుకోవాలి.



**పాములు.. వాటి విష ప్రభావం**

నాగు పాము కాటేసిన 15 నిమిషాల్లోనే శరీరంలోకి విషం ఎక్కుతుంది. కట్ల పాము కాటు వేసిన క్షణాల్లోనే విషం రక్తకణాలలో కలిసిపోతుంది. రక్తపింజర కాటేసిన రెండు గంటల తర్వాత విషం శరీరంలోకి ఎక్కుతుంది. పాముకాటుకు గురైన బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించాలి. జెర్రిపోతు పాము కాటేసిన విష ప్రభావం ఉండదు. అయితే కాట్లు పడిన చోట చికిత్స చేయించుకునేందుకు ఆస్పత్రికి వెళ్లడం మంచిది. విషపూరిత పాములు కాటేసినట్లు గుర్తించిన వెంటనే నాటు వైద్యులను సంప్రదించకుండా సమీప ఆసుపత్రులకు వెళ్లాలి. పాము కరిచిన చోట పైభాగం కింది భాగాన బ్యాండేజిని గట్టిగా కట్టాలి. పాము కాటుకు గురైన వారిని పరిగెత్తించడం వంటివి చేయరాదు.



**ప్రథమ చికిత్స**


పాము కాటు వేసిన వెంటనే ఆ ప్రాంతంలో పదునైన బ్లేడుతో కానీ, ఇతర ఆయుధాలతో గాని గాటు పెట్టి రక్తం పిండివేయాలి. పాము కాటు వేసిన ప్రాంతానికి పై భాగంలో గట్టిగా తాడుతో రక్తప్రసరణ జరగకుండా కట్టి వేయాలి. ధైర్యం చేసేవారు గాటు పెట్టిన చోట రక్తాన్ని నోటితో పీల్చి బయటకు ఉమ్మి వేయాలి. అయితే ఈ పని జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. హైరానా పడకుండా ఎంత వేగంగా వీలైతే అంత వేగంగా సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్ళి యాంటీ వీనమ్ ఇంజక్షన్ వేయాల్సి ఉంటుంది. ఏది ఏమైనా వర్షాకాలంలో పంట పొలాలతో పాటు ఇంటి పరిసర ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండటం శ్రేయస్కరం.

# ఆటోమొబైల్ షాపుల ఆగడాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక, బొగ్గు రవాణా కోసం ఇక్కడికి ఇతర రాష్ట్రాల నుండి లారీలు వస్తుంటాయి. వాటికి ఏ సమస్య వచ్చినా ఇక్కడే రిపేర్ చేయించుకోవాల్సి వస్తుంది. వీరి అవసరాలను ఆసరాగా చేసుకొని కొందరు ఆటోమొబైల్ షాప్ యజమానులు ఆర్థిక సంపాదనే ధ్యేయంగా అడ్డగోలు ధరలతో హడలెత్తిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి హోల్సేల్ ధరలకు స్పేర్ పార్ట్స్, ఇంజన్ ఆయిల్స్, బ్రేక్ ఆయిల్స్ వంటివి తీసుకువచ్చి అధిక ధరలకు అమ్ముతున్నారని తెలుస్తోంది. ఉదాహరణకు లారీ సెంట్రల్ బోల్ట్ ఖరీదు హోల్సేల్ ధర 60 రూపాయలు ఉండగా 150 అమ్ముతున్నారు, లారీ ఇంజన్ ఆయిల్ హోల్ సేల్ ధర 250 ఉండగా 350, ఓస్ పైపులు 3 ఫీట్ హోల్సేల్ 200 ఉండగా 350, ఓస్ పైప్ ఫోర్ టూ ఫైవ్ ఫీట్ హోల్ సేల్ 350 ఉండగా 700, కమాన్ కట్ట హోల్సేల్ ధర 1400 ఉండగా 2200, హైడ్రాలిక్ ఆయిల్ 5 లీటర్లు హోల్సేల్ ధర 700 ఉండగా 1200 రూపాయలకు అమ్ముతున్నట్లు ఆరోపణలు వెల్లడవుతున్నాయి. ఇలా గత కొన్ని సంవత్సరాలుగా స్పేర్ పార్ట్స్ ధరల విషయంలో ఏ మాత్రం తగ్గకుండా ఆటోమొబైల్స్ వ్యాపారులు లారీ యాజమానుల జేబులు ఖాళీ చేశారు. వ్యాపారులు అడిగినంత ఇవ్వకుంటే మా దగ్గర రేటు ఇలానే ఉంటుంది మీకు అవసరమైతే తీసుకోండి లేకపోతే లేదంటూ చెబుతుండడంతో గత్యంతరం లేక అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని లారీ ఓనర్లు వాపోతున్నారు. పట్టణంలో తక్కువ సంఖ్యలో షాపులు ఉండడంతో వాటి వద్దనే కొనాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. లేకపోతే విజయవాడ వెళ్లి స్పేర్ పార్ట్స్ తెచ్చుకునే పరిస్థితి ఉండడంతో అడిగినంత చెల్లిస్తూ నష్టపోతున్నారు. అంతేకాక వినియోగదారులకు గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జీఎస్టీ) కి సంబంధించిన బిల్లులు ఇవ్వకుండా జీరో వ్యాపారం నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానాకి గండి కొడుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఏనాడు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. దీంతో వ్యాపారస్తులు ఇష్టానుసారంగా ధరలను పెంచేస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆటోమొబైల్ షాపుల వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని వాహనాల యాజమానులు కోరుచున్నారు.





# బదిలీపై వెళుతున్న ప్రతీక్ జైన్ కు చిరు సత్కారం





**భద్రాచలం, జూన్ 16, ప్రజాజ్యోతి**

ఐటీడీఏ యూనిట్ అధికారులు మరియు సిబ్బంది ఆదివాసి యూనియన్ నాయకుల సహకారంతో మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులకు నా చేతనైనంత వరకు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధి కొరకు కృషి చేశానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం రాత్రి ఐటిడిఏ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వికారాబాద్ జిల్లా కలెక్టర్గా బదిలీ ఉత్తర్వులు రాగానే యూనిట్ అధికారులు సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టి 11 నెలలు గిరిజనుల కోసం సేవ చేసే భాగ్యం తనకు కలిగిందని, నా శక్తి మేర గిరిజన సంక్షేమం కొరకు ముఖ్యంగా విద్యా ,వైద్యం గిరిజన కుటుంబాలకు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం ,అటవీక హక్కు పట్టాలు, ట్రైకర్ రుణాలు, గిరిజన రైతులకు కరెంటు మోటారు సౌకర్యం కల్పించడం, అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటిడిఏ ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పై చదువులు చదవడానికి విద్యార్థుల కొరకు ఆర్థిక సహాయం అందించడానికి విశేషంగా కృషి చేశానని, అలాగే గోదావరి వరదల సమయంలో వరద తాకిడికి గురి అయ్యే ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు మరియు నా హయాంలోనే ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న పాలకవర్గ సమావేశము, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపీ ఎన్నికలు చాలా పగడ్బందీగా నిర్వహించానని, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశానని అన్నారు. జిల్లా కలెక్టర్ గా వెళ్లిన గిరిజనుల సంక్షేమానికి ఏ మాత్రం లోటు రానివ్వనని అన్నారు. ఈ 11 నెలల కాలం ఇంత సులభంగా గడిచి పోతుందని నేను అనుకోవడం లేదని గిరిజన సంక్షేమం కొరకు చేయవలసిన పనులు ఇంకా మిగిలి ఉన్నవని తప్పనిసరిగా ఏదో ఒక రోజు వస్తానని అన్నారు. నా యొక్క విధులు సక్రమంగా నిర్వహించడానికి నాకు సహకరించిన యూనిటీ అధికారులకు సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. అనంతరం ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళుతున్న ప్రతిక్ జైన్ ను చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏడీఎం హెచ్ ఓ భాస్కర్, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వరరాజు, ఏ సి ఎం ఓ రమణయ్య,ఏటిడిఓ నరసింహా రావు, జేడీఎం హరికృష్ణ మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు





**చర్ల, జూన్ 16, ప్రజాజ్యోతి**

చర్ల మండలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక శాఖ విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుక చర్ల మండల కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు ఆవు ల విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎంతో కృషి చేస్తున్నా రని, దళిత కుటుంబంలో పుట్టి అంచె లంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయ కుడు భట్టి విక్రమార్కు మంచికి , మానవత్వానికి ఒక్కరే అన్నారు. ఆయన పుట్టినరోజు వేడుక సందర్భ ంగా చర్ల ప్రాథమిక కేంద్రంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ఈ రక్త దానం ఇవ్వడానికి ముందుకు వచ్చిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.

కార్య క్రమంలో రామకృష్ణ, ఎంపీటీసీ మడ కం పద్మజ, సుందర్ సురేష్, ఇరప శాంతమ్మ, ఇరప శ్రీను, బండారు రామకృష్ణ, జవ్వాది రవి కుమార్, కాంగ్రెస్ యూత్ నాయ కులు విజయ నాయుడు, రాము, మనోహర్, సల్మాన్, యువకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాళ్ల బండి బాలాజీ రాజు సన్మాన సభ





**భద్రాచలం, జూన్ 16, ప్రజాజ్యోతి**

శ్రీరంగం శ్రీనివాసరావు వర్ధంతి సందర్భంగా భద్రాచలంలో యుటిఎఫ్ కార్యాలయం నందు పదవీ విరమణ పొందిన రాళ్ల బండి బాలాజీ రాజు సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచల పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి ని ఆహ్వానించిన తెలంగాణ సాహితి వారు మాట్లాడు తూ శ్రీ శ్రీ లాంటి మహానుభావుడు ద్వారా ఎంతోమంది కొన్ని లక్షలాది మంది వారి అడుగుజాడల్లో నడిచి ఈ రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో కవులు కళాకారులుగా ఎదిగారని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఇంకా రాబోవు తరాల వారు కూడా కవి సమ్మేళనాలు నిర్వహించి రచయితలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఇటువంటి వారి జన్మదిన మరియు వర్ధంతిలు నిర్వహించుకోవడం వారికి ఇచ్చేటువంటి ఘనమైన నివాళులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సాహితి భద్రాచలం అధ్యక్షులుగా ఎన్నుకోబడిన తాతోలు దుర్గాచారి కార్యదర్శి నాగలక్ష్మి గార్లు ప్రసంగిస్తూ తెలంగాణ సాహితిని భవిష్యత్తులో మీ అందరి సూచనల మేరకు ముందుకు తీసుకుని వెళ్తా మని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాళ్ల బండి బాలాజీ రాజు.. సోంపాక సీత.. మరియు అధిక సంఖ్యలో సింగర్లు, కవులు పాల్గొన్నారు .

# పంచాయతీ కార్మికులకు అండగా ఉంటా ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, జూన్ 16, ప్రజా జ్యోతి**

దమ్మపేట మండలం గుండుగులపల్లి క్యాంప్ ఆఫీస్లో అశ్వారావు పేట మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిస్తూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లాడి మీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# గురుదేవవ్ విద్యాలయంలో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం



**చర్ల, జూన్ 16, ప్రజాజ్యోతి**

చర్ల మండల కేంద్రంలో గురుదేవ్ విద్యాలయంలో నీట్ పరీక్షలో 620 మార్కులు సాధించిన పి. ఆకాష్ , జేఈఈ మెయిన్స్ పరీక్షలలో 4113 ర్యాంకు సాధించిన తోటమల్ల భవ్య శ్రీ విద్యార్థుల, తల్లిదండ్రులను గురుదేవిద్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హెచ్. జి .వి ప్రసాద్ మాట్లాడుతూ పట్టుదల, కృషి, ఆత్మస్థైర్యం ఉంటే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని, చక్కటి ఫలితాలు సాధించిన పిల్లల్ని , తల్లిదండ్రులను అభినందించారు. తల్లిదండ్రులు పడిన కష్టానికి విద్యార్థులు సాధించిన విజయాలే వారి కష్టాన్ని తీరుస్తాయని అన్నారు. ఆకాష్, భవ్యశ్రీ, ఉన్నత శిఖరాల అందుకోవాలని ,అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు వర్మ, ఎస్సై సూరి, ఎస్సై నర్సిరెడ్డి, పాఠశాల సిబ్బంది, ఎం.వి సుబ్రహ్మణ్యం, జి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏటిడిఓ గా రాధమ్మ

**ఇల్లందు, జూన్ 16, ప్రజాజ్యోతి:**



ఇల్లందు ఇంచార్జ్ ఏటిడిఓగా సువర్ణపాక రాధమ్మ ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇల్లందు ఏటిడిఓగా విధులు నిర్వహించిన రూపాదేవిని ఐటీడీఏ అధికారులు ఖమ్మం కు బదిలీ చేశారు. కాగా చర్ల ఎస్టీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పని చేస్తున్న సువర్ణపాక రాధమ్మను ఇల్లందు ఇంచార్జ్ ఏటిడిఓగా బదిలీ చేయడం జరిగింది.

## సింగరేణి కార్మికుడి ఔదార్యం

**వృద్ధాశ్రమానికి 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు వితరణ**

**వృద్ధులకు పండ్లు పంపిణీ**



*మణుగూరు రూరల్, జూన్ 16, ప్రజాజ్యోతి*

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగం ఉద్యోగి బండారి జయరాజు (జమేదార్) తన తండ్రి వీరాస్వామి జ్ఞాపకార్థం ఆదివారం సాయంత్రం అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు 50 కిలోల బియ్యాన్ని నిత్యవసర వస్తువులను వితరణగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్( ఐ ఎన్ టి యు సి) మణుగూరు ఏరియా ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త సిల్వేరు గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ తమ ఇంట్లో ఏ శుభ కార్యమైనా ఏదో ఒక సామాజిక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అనాధ విద్యార్థి విద్యార్థులకు ఎంతగానో ఆదుకుం టున్న జయరాజు గారిని వారి కుటుంబ సభ్యులను ఆయన ఎంతగానో ప్రశంసించారు. 30 మందికి పైగా వృద్ధులను చేరదీసి వారి బాగోగులు చూసుకుంటున్న వృద్ధాశ్రమం నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జయరాజు, వారి కుటుంబ సభ్యులు జ్యోతి, తనూజ, మైతిలి, సింగరేణి సేవా సమితి యస్ డి నా సర్ పాషా, భరోసా వెల్ఫేర్ సొసై టీ సభ్యులు ఎండి అమీనుద్దీన్, సిహెచ్ వెంకటేశ్వర రావు, ఈ అశోక్ కుమా ర్ , వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎస్.కె మె హారాజ్ భద్రయ్య పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం కమిటీ ఎంపిక



*ఇల్లందు, జూన్ 16, ప్రజాజ్యోతి:*

తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఇల్లందు పూర్తిస్థాయి కమిటీని ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో పట్టణ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిఏ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుడికల సమ్మయ్యలు ఎంపిక చేశారు. పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సింగు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కంధకట్ల భిక్షపతి, డా. సత్యనారాయణ, వై. ప్రతాప్ కుమార్, పి. మాధవరావు, ప్రధాన కార్యదర్శులుగా కె. రాజేందర్, గందె సదానందం, కోశాధికారిగా వి. భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుడివాడ నాగేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కేసాని రాజేష్, గడ్డం రంజిత్, కార్యదర్శులుగా పి. రంజిత్, ఉమా మహేశ్వరరావు, కమిటీ సభ్యులుగా కె. సత్య నారాయణ, జాయింట్ సెక్రటరీగా చేకూరి సత్య నారాయణ లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గోచికొండ సత్యనారాయణ, పిఏ ప్రసాద్, కుడికల సమ్మయ్యలు మాట్లాడుతూ ఇల్లందు పట్టణ బీసీ సంక్షేమ సంఘాన్ని 16 మందితో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. త్వరలో మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిదంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా బంటు ఐలయ్యకు నియామక ఉత్తర్వులను అందజేశారు. బీసీలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ప్రతి అభివృద్ధి, సంక్షేమ పథకాలలో బీసీలకు న్యాయం చేయాలన్నారు. అనంతరం ఇల్లందు పట్టణ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గోచికొండ సత్యనారాయణను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# భద్రాచలం ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారిగా జిల్లా కలెక్టర్ జితేష్







*భద్రాచలం, జూన్ 16, ప్రజాజ్యోతి*

ఆదివారం మధ్యాహ్నం పిఓ ఛాంబర్ లో ఇన్చార్జి ఐటీడీఏ పీవో గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ 2016 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన నేను సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశానని, అర్బన్ ప్లానింగ్ లో మాస్టర్ డిగ్రీ పొందానని పూణే ముంబైలో ప్రైవేటు కంపెనీలో కొంతకాలం పాటు పనిచేశానని తొలిసారి సంగారెడ్డి ట్రైని కలెక్టర్గా ఉద్యోగంలో చేరానని, అనంతరం ఏడాది పాటు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించాలని, 2021 సెప్టెంబర్ మూడవ తేదీన కామారెడ్డి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించానని ఆయన అన్నారు. తండ్రి విశ్వనాథ పాటిల్ ఆర్మీలో పనిచేసే రిటైర్ అయ్యారని తన తల్లి రత్నమాల, పాటిల్ శారద గృహిణిలు అని తన ఒక కుమారుడు రాఘవ ఉన్నాడని ఆయన అన్నారు. భద్రాచలం ఇన్చార్జి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా ఆదివారం బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఐటీడీఏ ఇన్చార్జి పిఒగా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన జితేష్ వి పాటిల్ ను ఆర్డీవో దామోదర్ రావు ఐటిడిఏ యూనిట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలో ని ఆదివాసి గిరిజనులకు నా యొక్క సేవలను తప్పనిసరిగా అందిస్తానని, ఏజెన్సీ ఏరియాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరి సహకారంతో నా యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, గిరిజన అభివృద్ధి కోసం పనిచేస్తున్న మనం బాధ్యతగా విధులు నిర్వహించి గిరిజనులకు సేవ చేయడంలో అందరం ముందుం డాలని, ముఖ్యంగా విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని ,ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మరింత సేవలు అందించాలని అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయు చున్న యూనిటీ అధికారులు సిబ్బంది విధుల పట్ల మాత్రం చాలా బాధ్యతగా నిర్వహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇన్చార్జి పి ఓ గా వీధులలో జాయిన్ అయిన పిఓ కు భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, యూనిట్ అధికారు లు, సిబ్బంది చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యా చందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికా రిని మణెమ్మ, ఎస్ ఓ సురేష్ బాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ టి డి వో నర్సింగ్ రావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, టి ఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూసం ఇంటి ఇలవేల్పు జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



*దుమ్ముగూడెం, జూన్ 16, ప్రజా జ్యోతి.*

చిన్న నల్లబెల్లి గ్రామంలో పూసం వారి ఇలవేల్పుల అయినటువంటి బాపనమ్మ గాలిదూలరాజు స్వామి జాతరలో పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిన్ననల్లబెల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి పూసం వారి ఇంటి ఇలవేల్పు జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్న దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వీరమాచినేని వినీల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా, నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వరరావు, బత్తుల సాంబయ్య, వాసిరెడ్డి సాంబశివరావు, కోళ్లపూడి వరుణ్, కాక రాజు, కుంజా అర్జున్, తునికి జై రావు, జాతర కమిటీ సభ్యులు పూసం వెంకటలక్ష్మి సత్తిబాబు, కృష్ణంరాజు దొర సాయిబాబా, సింధు దొర దాదా లింగు, గణేష్ రమేష్ చంటి, సకినం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ బదిలీ నిలుపుదల చేయాలి

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కమిటీ**

*భద్రాచలం, జూన్ 16, ప్రజాజ్యోతి*



మా ఆదీవాసీల మనసెరిగి అభివృద్ధి పదంలో నడిపించే సహృదయం కలిగిన ప్రాజెక్టు అధికారులు బహుఅరుదుగా వస్తుంటారు. అలా మా ఆదీవాసీ సంస్కృతిని అవగాహన చేసుకుని మాకు అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రతీక్ జైన్ ను బదిలీచేయడం ఎంతో భాధాకరమైన విషయం అన్నారు. ముఖ్యంగా పిఓ రాజకీయ నాయకుల వత్తిడికి లొంగకుండా ఎంతో హుందాతనంతో ఆదీవాసీ వాస్తవ సమస్యలను గుర్తించి నిర్ణయాలు తీసుకోవడం వలన ఆదీవాసీ అభివృద్ధి ఒక గాడిలోపడుతున్న సమయంలో బదిలీ చేయడం వలన వారు ఆదీవాసీజాతి మేలుకోరి చేస్తున్న అభివృద్ధి పదకాలకు ఆటంకం కలిగే ప్రమాదముంటుందని ఎక్కువశాతం ఆదీవాసీలు కలత చెందుతున్నారు. కనీసం ప్రాజెక్టు అధికారి గార్కి కలెక్టర్ గానైనా మాజిల్లాకు కేటాయిస్తే భాగుంటుందని ఆరకంగానైనా మాకు మేలుచేసిన వారౌతారని ఆదీవాసీ సమాజం కోరుకుంటుంది. ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకులు అధ్యక్షుడు సోంది మల్లుదొర కన్వీనర్ రేసు ఆదినారయణ మూర్తి ప్రధాన కార్యదర్శి తిరుపతి రావు కార్యదర్శి శ్యామల గోవింద్ మురళి పెనుబల్లి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా జన్మదిన వేడుకలు

**ఉత్తరాఖండ్ రాష్ట్రంలో నిర్వహించిన ఎంపీపీ జల్లిపల్లి**

*అశ్వారావుపేట, జూన్ 16, ప్రజాజ్యోతి:*

అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మచ్చా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను చార్ ధామ్ యాత్రలో ఉన్న ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి తమ సహచరులతో కలిసి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని శ్రీనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికలకు విడుదల చేసిన లేఖలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని అటువంటి నాయకుడి ఆధ్వర్యంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. నిబద్ధతకు, నిరాడంబరత్వానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నిదర్శనమన్నారు. ఆయన




ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ దైవం కృపతో నిండు నూరేళ్ల సుఖవంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు భోగవల్లి రాంబాబు, రాళ్ల బండ జగదీశ్వర్ రాజు ,గోపాలకృష్ణ, శీమకుర్తి శివప్రసాద్, పసుమర్తి విజయకృష్ణ, పసుమర్తి మురళీకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు లారీల... ఇష్టారాజ్యం..?

**నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్నవైనం**

**అనుభవం లేని డ్రైవర్లు.?**

**పట్టించుకోని అధికారులు**

*టేకులపల్లి, జూన్ 16, ప్రజాజ్యోతి:*

కెఓసి నుంచి ఇల్లందు సిహెచ్ పి, కొత్తగూడెం వైపు నడుస్తున్న లారీలు నిబంధనలు ఉల్లాంఘించి తమ ఇష్టానుసారంగా నడుపుతున్నట్లు సమాచారం. అసలు బాధ్యత లేకుండా తిప్పుతున్న ఇల్లందు సి హెచ్ పి, కొత్తగూడెం కాంట్రాక్టులూ కండిషన్ లో లేని లారీలు నడుపుతున్నారు. దింతో లారీలు ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటో అర్ధం కానీ పరిస్థితి. సింగరేణి రూల్స్ ప్రకారం లారీ లోడింగ్ అయిన తర్వాత బొగ్గు కనిపించకుండా పూర్తిగా పట్టా కప్పి బొగ్గు పెళ్ళలు ద్విచక్ర వాహనాలు, పాదచారులు, ఇతర వాహనాలపై పడకుండా చాలా జాగ్రత్త తీసుకుంటూ లారీలను సదరు డ్రైవర్లు నడపాల్సి ఉంటుంది. అసలు లారీలు నడిపే డ్రైవర్లకు లైసెన్స్ లు లేకపోవడం గమనార్హం. అనుభవం, అర్హత లేని డ్రైవర్లతో లారీలను నడుపుతూ వాహనదారులు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది. మరి ముఖ్యంగా అతివేగంగా లారీలు నడపడం వల్ల గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి. ఇలా అర్హత లేని డ్రైవర్లతో లారీలు నడుపుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు,



పోలీసులు సైతం పట్టించుకోకపోవడం ఏమిటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవర్ లోడింగ్, లిఫ్ట్ టైర్లు ఆర్టీవో రూల్స్ ప్రకారం దింపి నడిపించాలి, రూల్స్ ను తుంగలో తొక్కి లిఫ్ట్ కి అసలు టైర్లు లేకుండా యదేచ్ఛగా నడుపుతున్నట్లు పక్కా సమాచారం. అంతే కాకుండా అర్హత లేని డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి అర్హత లేని డ్రైవర్ల స్పీడ్ కు కళ్లెం వేసి, వాహనాలను అప్పగించిన యజమానులపై సైతం శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలి






**పోడుపట్టా రాని భూములకు పోడుపట్టాలు అందించాలి**

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ మీడియం బాబురావు డిమాండ్**

*భద్రాచలం, జూన్ 16, ప్రజాజ్యోతి*

భద్రాచలంలో జరిగిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం సోయం జోగా రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబు రావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న తునకబోనస్, పోడు భూములు పట్టాలు రానివారికి త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుంచి వతునికాకు బోనస్ కొంత తమందికి మాత్రమే పరిమితం అయిందని గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొన్ని గ్రామాలలో పోడుభూములు సర్వే చేసి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీలో విద్యా వైద్యం మెరుగైన సదుపాయం కల్పించాలని అన్ని గ్రామాల్లోవిద్య నూతన భవనాలు పెండింగ్ లో ఉన్నాయని త్వరగా పనులు ప్రారంభించి విద్యా సంవత్సరంలో ఆటంకాలు జరగకుండా ఉండాలని అన్నారు, గ్రామాల్లో వైద్య బృందాలు పర్యటించి ముందసుగా మెడికల్ క్యాంపులు నిర్వహించి అన్ని గ్రామాల రక్తపరీక్ష నమూనాలు సేకరించి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేశారు, ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యదర్శిగా కారం పుల్లయ్య నీ, జిల్లా అధ్యక్షులు గా గౌరీ నాగేశ్వరరావు ను, జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నం గంగా, మరో రాష్ట్ర కమిటీ సభ్యులు మడివి రమేష్, జిల్లా కోశాధికారి సోయం జోగారావు, సహాయ కార్యదర్శి కుంజా శ్రీను, ఉపాధ్యక్షులు ఉపాయం నరసింహారావు, మడకం గోవింద్, కారం నరేష్, మడకం సతీష్, పెనుబలి నానారావు, పూనెం నరసింహారావు, ఇంకా పాల్గొన్నారు.

## ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

*భద్రాచలం, జూన్ 16, ప్రజాజ్యోతి*

త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఇన్చార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి జితీష్ వి పాటిల్ తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ ఆదివాసి గిరిజనులకు, ముస్లిం ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, విద్యార్ధిని, విద్యార్ధులకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండుగ అని చెప్పారు. త్యాగాలకు ప్రతీ కగా చెప్పే బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు.

## ఎంపిఓ తల్లి దశదిశ కార్యక్రమం పాల్గొన్న పలువురు నాయకులు



*ఆళ్లపల్లి, జూన్ 16, ప్రజాజ్యోతి*

బూర్గంపాడు మండలం సారపాక నివాసి గతంలో సారపాక గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఆళ్ళపల్లి యంపీఓ గా విధులు నిర్వహిస్తున్న బత్తిన శ్రీనివాసరావు తల్లి బత్తిన సుగుణ దశదిన కార్యక్రమంలో. అశ్వరావుపేట యంయల్ఏ జారే ఆదినారాయణ, మాజీ యంయల్ఏ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... సర్వేంద్రియానం నయనంప్రధానం అనే నానుడిని బత్తిన సుగుణ పాటించిందని తన మరణాంతరం తన అవయవాలు ఎవరికైన అవసరమైతే ఆ అవయవాలు దానం చేయమని కుటుంబ సభ్యులకు చెప్పడం, తన మరణాంతరం తన నేత్రాలను దానం చేయడం ద్వారా ఎప్పటికీ సుగుణ జీవించే ఉంటుందని నేటి యువతకు సుగుణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ నాయకులు , గెజిటెడ్ నాయకులు, శ్రీపతి పటేల్ జగిత్యాల నుండి రవి. బద్ది రామకృష్ణ భూక్య శ్రీను పి లక్ష్మణ్ ఎం శ్రీను. అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో మహాలక్ష్మి ఆర్యవైశ్య సంఘ నాయకులు మల్లికార్జున్ రావు ప్రముఖ ఆధ్యాత్మికవేత గారపాటి అనురాధ కాంగ్రెసు నాయకులు బెల్లం కొండ రామారావు, బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ ప్రసాద్. ఐటీసీ సీనియర్ యూనియన్ నాయకులు గోనె దారూగ. బీఆర్ యస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి. రమణారెడ్డి, కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, ఐటీసీ ఐయన్టీయూసి అధ్యక్షుడు గోనే రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి ఐటీసి యూనియన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు , బీఆర్ యస్ నాయకులు టీయన్ టీయుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*ఆళ్ళపల్లి, జూన్ 16, ప్రజాజ్యోతి*

ఆళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు 1995-1996 బ్యాచ్ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. గత 19 సంవత్సరాలు మనం విడిపోయి ఎక్కడెక్కడో స్థిరపడి ఇప్పుడు మనం అందరం కలవడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విరభద్రం, చంద్రమోహన్, వీరన్న, సుజాత, విద్యార్థులు హరి, సందీప్, శ్రీధర్, ఆరిఫ్, శ్రీకాంత్, సతీష్, సిద్దు, సాబీర్, రాము, చంటి, స్రవంతి. శ్రావణి. సింధు. శ్వేత. సరిత. సింధు. సుజాత. సంధ్యారాణి పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, జూన్ 16, ప్రజాజ్యోతి:** నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం దురాచారాలను, బడుగు, బలహీనవర్గాల అనిచివేతను వ్యతిరేకించి ధర్మ సంస్థాపన కోసం పేదల ఉద్ధరణకు యుగపురుషుడు దైవ ప్రవక్త హజరత్ ఇబ్రహీం జీవితాంతం చేసిన త్యాగాలకు ప్రత్యేకగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండగలు ఘనంగా జరుపుకుంటారని కోరారు.

## బాటన్న ఆశయ సాధన కోసం పోరాడుదాం




**గుండాల, జూన్ 16, ప్రజాజ్యోతి:** సీపీఐ(ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు బాటన్న 11వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో కామ్రేడ్ బాటన్న స్తూపం దగ్గరబాటన్నకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు గడ్డంలాలయ్య అధ్యక్షతన జరిగిన సభలో అరేం నరేష్ మాట్లాడుతు ఈసం రామయ్యఏ బాటన్న 30 సంవత్సరాలుగా అజ్ఞాత జీవితం గడిపి గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి, ఇల్లందు ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి, ఇతర పేదల సమస్యలపై ప్రజలను సమీకరించి ఎన్నో పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. ఆయన మూడు దఫాలుగా జెడ్పిటిసిగా ఎన్నికై ఉమ్మడి గుండాల మండలం లో అనేకఅభివృద్ధి కార్యక్రమాలు చేసి పేద ప్రజల తలలో నాలుకల నిలిచాడని అన్నారు. విప్లవ ఉద్యమంలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త బాటన్న ఆశయ సాధన కోసం కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు బాటన్న పెద్ద కుమారుడు మాజీ ఎంపీపీ ఈసం కృష్ణ,వై వెంకన్న, పర్శక రవి, పెండేకట్ల పెంటన్న, పాయం ఎల్లన్న, బానోతులాలు చింత నర్సన్న, గోపాల్, గడ్డం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి..

### ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేత


**గుండాల, జూన్16, ప్రజాజ్యోతి:** మండలంలోని ముత్తాపురం నుండి పెద్దతోగు వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని, కాచన పల్లి ప్రాంతంలో పోడు సాగుదారులు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తీయటం నిలిపివేయాలని, కోడవటంచ కిన్నెరసాని వాగుపై లో లెవెన్ వంతెన పై ఐ లెవెల్ వంతెన నిర్మించాలని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసులకు అందజేసిన పోడు భూముల హక్కుపత్రాలలో త్రీఫేస్ కరెంటు లైన్ కు దరఖాస్తులు చేసుకుంటున్నరైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెట్టొద్దని ఆదివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ ముక్తి సత్యం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా గుండాల ఎంపీపీ ముక్తి సత్యం మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు పినపాక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగిందని తాను సానుకూలంగా స్పందించి ఈ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందించిన వారిలో పెద్దతోగు గ్రామస్తులు వారితోపాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# స్కూల్, కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి




**ఇల్లందు, జూన్ 16, ప్రజాజ్యోతి:** ఫిట్ నెస్ లేని స్కూల్, కాలేజీ బస్సులో నడుపుతున్న యజమాన్యాలపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మట్టెల రత్నాకర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ప్రైవేట్ పాఠశాలు ,కాలేజీ యాజమాన్యాలు, బస్సుల ఫిట్ నెస్ పై నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫిట్ నెస్ పరీక్షలు జరుగుతున్నప్పటికీ, కొన్ని చోట్ల మాత్రం ఆదిశగా అడుగులు పడటం లేదని విమర్శించారు. గతంలో ఇలాంటి నిర్లక్ష్యాల వల్లనే అనేక ప్రమాదాలకు పిల్లలు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యం బస్సుల విషయంలో నిర్లక్ష్యం వీడి బస్సులను ఫిట్ నెస్ పరీక్షలు చేయించాలని డిమాండ్ చేశారు. ఫిట్ నెస్ లేని బస్సులపై విద్యార్థులను స్కూలు, కాలేజీ పంపడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆందోళనకు గురవుతున్నారని గుర్తు చేశారు. పరిమితమైన విద్యార్థులనే మాత్రమే బస్సులో తరలించాలని కోరారు. ఫిట్ నెస్ లేని బస్సులు, ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## బత్తిన సుగుణ దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణ



**బూర్గంపాడు, జూన్ 16, ప్రజాజ్యోతి** మండలంలోని సారపాక నివాసి గతంలో సారపాక గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఆళ్ళపల్లి యంపీఓ గా విధులు నిర్వహిస్తున్న బత్తిన శ్రీనివాస్ తల్లి బత్తిన సుగుణ దశదిన కార్యక్రమంలో అశ్వరావుపేట యంయల్ఏ జారే ఆదినారాయణ, మాజీ యంయల్ఏ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... సర్వేంద్రియానం నయనంప్రధానం అనే నానుడిని బత్తిన సుగుణ పాటించిందని తన మరణాంతరం తన అవయవాలు ఎవరికైన అవసరమైతే ఆ అవయవాలు దానం చేయమని కుటుంబ సభ్యులకు చెప్పడం, తన మరణాంతరం తన నేత్రాలను దానం చేయడం ద్వారా ఎప్పటికీ సుగుణ జీవించే ఉంటుందని నేటి యువతకు సుగుణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ నాయకులు , గెజిటెడ్ నాయకులు, కాంగ్రెసు నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ వాసుదేవరావు, బెల్లంకొండ ప్రసాద్ ఐటీసీ సీనియర్ యూనియన్ నాయకులు గోనె దారాగ బీఆర్ యస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, ఐటీసీ ఐయన్టీయూసి అధ్యక్షుడు గోనే రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి ఐటీసి యూనియన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు , బీఆర్ యస్ నాయకులు టీయన్ టీయుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వసతి గృహాలలో దోమల మందు పిచికారి

### విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించండి : డా. కృష్ణ దీపక్ రెడ్డి



**అశ్వారావుపేట, జూన్ 16, ప్రజాజ్యోతి:** నియోజకవర్గం కేంద్రంలోని వస్తే గృహాలు ఆశ్రమ పాఠశాలలో అశ్వారావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం దోమల నివారణ మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి వసతి గృహంలో దోమల నివారణ కొరకు దోమల మందులు పిచికారి చేస్తున్నామని, విద్యార్థులు కూడా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరీక్షలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు ,సూపర్వైజర్ శ్రీనివాస్ ,ఎం టి ఎస్ విజయ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు ప్రసాద్, గోపాల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడిగా దారా రమేష్

### -ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ ను ప్రతిపాదించిన అధ్యక్షుడు





**ఇల్లందు, జూన్ 16, ప్రజాజ్యోతి:** ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడిగా దారా రమేష్ ఎన్నికయ్యారు. ఆదివారం కొత్తగూడెం లోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో దారా రమేష్ 20 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పళ్ళపోతు శ్రీనివాస్ (వాసు) కు 140 ఓట్లు రాగా, దారా రమేష్ కు 160 ఓట్లు రావడం జరిగింది. దీంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ధారా రమేష్ గెలుపులో భాగస్వామ్యం అయిన ఇల్లందుకు చెందిన యెలుగూరి నగేష్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రతిపాదించడం జరిగింది. త్వరలోనే జిల్లా ఆర్యవైశ్య సంఘ పూర్తిస్థాయి కమిటీ ప్రమాణ స్వీకారం జరగనుంది.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే "విద్యుత్ ప్రజావాణి"

### వినియోగదారులు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలి... బి వెంకటేశ్వర్లు ఏడీఈ

**అశ్వారావుపేట, జూన్ 16, ప్రజాజ్యోతి:** వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ ఆదేశాలతో "విద్యుత్ ప్రజావాణి "అనే కార్యక్రమాన్ని ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ కార్యాలయాల్లో నిర్వహించబడుతుందని ఏడీఈ వెంకటేశ్వర్లు అన్నారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు నేడు అశ్వారావుపేట సబ్ డివిజన్ ఆఫీస్, అకౌంట్స్ ఆఫీస్, అశ్వారావుపేట వినాయకపురం దమ్మపేట, గండుగులపల్లిలో కళ 33/11 కెవి సబ్ స్టేషన్ లలో సహాయక ఇంజనీర్ వారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వినియోగదారులకు ఎటువంటి సమస్య ఉన్న అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు.